# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 252 | వరంగల్ | ఆదివారం, 05 జులై 2026 | పేజీలు : 02




ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు | 2

# మన దినచర్యలో మార్పు అవసరం

## వరంగల్ సీపీ ఎన్.శ్వేత





**పాలకుర్తి వాణి, వరంగల్ :** సమాజం బాగుండాలంటే మనం బాగుండాలి, మనం బాగుండాలంటే దిన చర్యలో మార్పు అవసరమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎస్. శ్వేత అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం కమిషనరేట్ గ్రౌండ్‌లో నిర్వహించిన వారాంతపు పరేడ్‌ను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణ,నిబద్ధత,శారీరక దృఢత్వంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. పోలీస్ లు తమ ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి వ్యాయామం, యోగాను అలవాటు చేసుకోవాలని తెలిపారు. "పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి సేవలు అందించగలుగుతారు" అంతేకాకుండా, క్రమశిక్షణే పోలీసు వ్యవస్థకు పునాది అని పేర్కొంటూ,ప్రతి ఒక్కరూ విధుల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ లు అంతయ్య, సత్యనారాయణ,ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్,సతీష్, శ్రీధర్,చంద్రశేఖర్, ఉదయ్ భాస్కర్,ఇన్స్ స్పెక్టర్లు వెంకన్న, సువర్ణ,సుజాత,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పంట మార్పిడి, ఆయిల్ పామ్ పంటలను

# ప్రోత్సహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**జనగామ, పాలకుర్తి వాణి :** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి సీఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2026 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. డీఏఓ అంబికా సోనీ, సీపీఓ చినకోట్యా నాయక్, మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీకాంత్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# ప్రజా జీవితం కోసమే ఎర్రబెల్లి దయాకర్ రావు

## ఘనంగా ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో శ్రీ మహాలక్ష్మి టెంట్ హౌస్ & డెకరేషన్ అదినేత రేపాల అశోక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దయన్న సతీమణి, ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్మెన్ ఉషాదయాకర్ రావు పాల్గొని వేడుకలను కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాలకుర్తి గ్రామ పంచాయతీ సిబ్బందికి అశోక్ అందించిన దుస్తులను పంపిణీ చేశారు.. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,, ప్రజా జీవితంలో దయన్న ఉన్నాడని అన్నారు.











## కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

**జనగామ, పాలకుర్తి వాణి :** దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.




# పోలీస్ కమిషనర్ కు శుభాకాంక్షలు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** నూతనంగా వరంగల్ పోలీస్ కమీషనర్ శ్వేత బాధ్యతలు తీసుకున్నా తరువాత జాతీయ మానవ హక్కుల ఉద్యమం తరపున మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో Md. యాకుబ్ అలీ,state vice కమిషనర్, Sk బాబా ఖాదర్ స్టేట్ చీఫ్ సెక్రటరీ, ఓంకార్ సింగ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ, D. మధుసూదన్ Hnk డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఉన్నారు.

# రఘునాథపల్లిలో భూమి సునీల్ పర్యటన



**పాలకుర్తి వాణి రఘునాథపల్లి :** రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్ రెడ్డి శనివారం జనగాం జిల్లా రఘునాథపల్లి మండలంలో పర్యటించారు. అయన మొదటగా శ్రీమన్నారాయణపురం,ఆ తర్వాత కన్నయ్యపల్లి గ్రామాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు పలువురు సాదా బైనామాలు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని, అలాగే సక్సెషన్ ద్వారా భూమి రిజిస్ట్రేషన్ సమయంలో తలెత్తే సమస్యలను, పట్టా భూములు కొన్నిచోట్ల అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రభుత్వ భూమిక రికార్డుల్లో నమోదయ్యాయని వీటి క్లియరెన్స్ లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే కొన్నిచోట్ల భూమి రిజిస్ట్రేషన్ అయినప్పటికీ సంబంధించిన డాక్యుమెంట్లు త్వరగా చేతికి రాకపోవడం వంటి సమస్యలను గూర్చి విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని వివరించారు. కాగా,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు లోనే శ్రవణ్ కుమార్, హాలో రైతులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# వినోదకు కాంగ్రెస్ నేత నివాళులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పెనుగొండ హరీష్ తల్లి పెనుగొండ వినోద అనారోగ్య రీత్యా మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బైరు భార్గవ్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## నూతన దంపతులకు ఆశీర్వాదాలు

**పాలకుర్తి వాణి, పెద్ద వంగర :** పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన జనార్ధన్ చెల్లెలు వివాహ శుభకార్యం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరు భార్గవ్ పాల్గొని నూతన వధూవలను ఆశీర్వదించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341